



సాలూరా మండలం హున్సాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ బుద్దెసావిత్రి రాజేశ్వర్, రెంజల్ మండలం నీలాలో..



నవీపేట్‌లో ప్రచారం..

# బోధన్‌లో షకీల్ గెలుపు ఖాయం

- పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో గడపగడపకూ బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



బోధన్ మండలం పెంటకుర్దు గ్రామంలో..



బోధన్‌లో 18వ వార్డులో..

బోధన్, నవంబర్ 5: అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్ ఎమ్మెల్యేగా షకీల్ ఆమేర్ మళ్లీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. బోధన్ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహంచారు. పట్టణంలోని 18వ వార్డులో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, ఆ వార్డు కౌన్సిలర్ బెంజర్ గంగారాం ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యేగా మహ్మద్ షకీల్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలోని మిగతా వార్డుల్లో ఆయా వార్డుల బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కొనసాగింది.

**కారు గుర్తుకు ఓటు వేయాలి**

బోధన్ రూరల్, నవంబర్ 4:బోధన్ నియోజకవర్గంలో మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బోధన్ ఎంపీపీ బుద్దెసావిత్రీ రాజేశ్వర్ అన్నారు. సాలూరా మండలంలోని హున్సా గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుద్దె రాజేశ్వర్, జక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేగా షకీల్‌ను మళ్లీ గెలిపించాలి**

బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సాయిపటేల్ అన్నారు. బోధన్ మండలంలోని పెంటకుర్దు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**రూ.400కే గ్యాస్ సిలిండర్**

రెంజల్, నవంబర్ 5: రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందిస్తారని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రాఘువేందర్ యాదవ్ స్పష్టం చేశారు. మండలంలోని నీలా, నీలా క్యాంప్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ గఫార్, సుల్తాన్, మహ్మద్ ఖలీద్, రాఘువాచారి, అక్తర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నవీపేట్‌లో ఇంటింటా ప్రచారం**

నవీపేట్, నవంబర్ 5: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ న్యాలకంటి అబ్బన్న, బినోల సింగిల్‌విండో అధ్యక్షుడు మగ్గరి హన్మాండ్లు, నాయకులు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ కోసం స్థల పరిశీలన



సభాస్థలం ఎంపిక కోసం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

బోధన్, నవంబర్ 5: సీఎం కేసీఆర్ ఈ నెల 15న బోధన్ పట్టణానికి రానున్న సందర్భంగా బహిరంగసభ ఏర్పాటు కోసం బోధన్ పట్టణ శివారులో రెండు స్థలాలను బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆదివారం పరిశీలించారు. పట్టణ శివారులో బోధన్ – నిజామాబాద్ ప్రధాన రహదారి పక్కన హనుమాన్ మందిరం వైపుగా ఉన్న ఒక స్థలాన్ని, అదే రహదారిలో శ్రీదర్శనం ఎదురుగా ఉన్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. హనుమాన్ మందిరం వైపుగా ఉన్న స్థలాన్ని ఎంపికచేశారు. హెలిప్యాడ్ ఏర్పాటు కోసం కూడా స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. సీఎం కేసీఆర్ సభను నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే షకీల్ కోరారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూరా షకీల్, బీఆర్‌ఎస్ నాయకులు గోగినేని నర్సయ్య, ఎం.ఏ.రజాక్, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు బోధన్‌లో కులసంఘాల ఆశీర్వాద సభ

బోధన్, నవంబర్ 5: బోధన్ పట్టణంలో ఈనెల 6న సోమవారం సాయంత్రం 5 గంటలకు బీఆర్‌ఎస్‌కు మద్దతుగా కులసంఘాల ఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ అభ్యర్థి, బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. పట్టణంలోని శక్కర్‌నగర్ ఎన్‌ఎస్‌ఎఫ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ఈ భారీ సభకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతోపాటు ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఇటీవల బీఆర్‌ఎస్‌లో చేరిన కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దాసోజు శ్రవణ్‌కుమార్ తదితరులు వస్తారని పేర్కొన్నారు. అన్ని కులాల ప్రజలు పెద్ద తరలివచ్చి తనను, సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## మా మద్దతు బీఆర్‌ఎస్‌కే..

### ప్రకటించిన బోధన్ పట్టణ కులసంఘాల ప్రతినిధులు



బోధన్ బీఆర్‌ఎస్ అభ్యర్థికి మద్దతు అంటూ చేతులెత్తిన వివిధ కులసంఘాల నాయకులు, ప్రతినిధులు

బోధన్, నవంబర్ 5: 'మా మద్దతు బీఆర్‌ఎస్‌కే.. బీఆర్‌ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ నాయకత్వానికి బలపరుస్తాం..' అంటూ బోధన్ పట్టణంలోని వివిధ కులసంఘాల నాయకులు, ప్రతినిధులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని వివిధ కులసంఘాల నాయకులు, ప్రతినిధులు పట్టణంలోని గౌడసంఘ భవనంలో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే షకీల్‌కు మద్దతు ఇస్తామని ప్రకటించారు. ఈనెల 6న (సోమవారం) సాయంత్రం 5 గంటలకు బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లోని ఎన్‌ఎస్‌ఎఫ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న కులసంఘాల ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని వారు నిర్ణయించుకున్నారు. కులసంఘాల నాయకులు రుద్ర సత్యనారాయణ, ఎ.సుదర్శన్‌గౌడ్, నక్క లింగారెడ్డి, బోధన్ శివాలయం చైర్మన్ బీర్కూర్ బుజ్జి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బెంజర్ గంగారాం, కులసంఘాల నాయకులు గుమ్ముల శంకర్‌రెడ్డి, మాసూల్ శ్రీనివాస్, పూజారి లింగం తదితరులు మాట్లాడారు. కులవృత్తులను ప్రోత్సహించేందుకు అనేక సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిందన్నారు. సమావేశంలో వివిధ కులసంఘాల ప్రతినిధులు కటికె గంగారాం, కొండల్‌వాడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**విజయవంతం చేయాలి**

బోధన్ రూరల్, నవంబర్ 5: బోధన్ పట్టణంలో ఎన్‌ఎస్‌ఎఫ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించనున్న కుల సంఘాల ఆత్మీయ పభను విజయవంతం చేయాలని కుల సంఘాలు, బీఆర్‌ఎస్ నాయకులు గిర్దవర్ గంగారెడ్డి, బుద్దె రాజేశ్వర్, సంజీవ్‌కుమార్, కొండెంగల శ్రీనివాస్ కోరారు. సాలూరా మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు సాలూరా షకీల్, సిర్పా సుదర్శన్, డిస్కో సాయిలు, రాంపూర్ సుదర్శన్, చింతపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ తనిఖీ



కందకుర్తి వద్ద రికార్డులు తనిఖీ చేస్తున్న తానియా సింగ్

శక్కర్‌నగర్/రెంజల్, నవంబర్ 5: సాలూరా మండలంలోని ఖండ్‌గాం చెక్‌పోస్ట్, రెంజల్ మండలంలోని కందకుర్తి సమీపంలోని అంతర్రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆదివారం ఎన్నికల వ్యయ పరిశీలక అధికారిణి తానియా సింగ్ పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆమె సూచించారు. ఆమె వెంట బోధన్ తహసీల్దార్ కె.గంగాధర్, రూరల్ ఎస్సై నాగనాథ్, రెంజల్ తహసీల్దార్ రాంచందర్, రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. కందకుర్తి సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ధర్మాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులను సైతం ఆపి సిబ్బంది తనిఖీ చేస్తున్నామని ఎస్సై పి. ఉదయ్‌కుమార్ తెలిపారు. ప్రజలు తమతో సహకరించాలని కోరారు.

## దరఖాస్తు చేసుకోవాలి

శక్కర్‌నగర్, నవంబర్ 5: బోధన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగంలో అతిథి అధ్యాపకుడిగా పనిచేసేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సురేశ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈనెల 7వ తేదీ సాయంత్రం 4.30 గంటలలోగా దరఖాస్తుకు సర్టిఫికెట్లను జతపర్చి కళాశాలలో లైబ్రేరియన్ వీర ప్రసాద్‌కు అందజేయాలని కోరారు.

## కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

శక్కర్‌నగర్, నవంబర్ 5: బోధన్ పట్టణం నుంచి ఈనెల 13వ తేదీన ప్రారంభించే శ్రీ క్షేత్ర కపిలధార మన్మధ స్వామి పాదయాత్ర కరపత్రాలను ఆదివారం వీరశైవ జంగమ, లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో జిల్లా లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు, బోధన్ ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్ రావు దేశాయ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర 13న ఉదయం 8 గంటలకు బోధన్ పురాణే (పౌడయ్యా) మఠం నుంచి ప్రారంభమై పట్టణ వీధుల గుండా సాగుతూ, పలు మండలాల్లోని గ్రామాల మీదుగా సిద్దేశ్వర్ స్వామి, సంతోష్ స్వామి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణిమ వరకు 14 రోజల పాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని వెల్లడించారు. పాదయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీరశైవ జంగమ, లింగాయత్ సమాజ్ సభ్యులు పురాణే అజయ్ కుమార్, ఎం.నర్సింగప్ప, పొడయ్య, రాజేందర్ కుమార్, గంగాధరప్ప, యాదవ రావు, పురాణే దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి మండల కేంద్రంలో పోచమ్మ పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జడ్పీ వైఎస్ చైర్‌పర్సన్ రజితాయాదవ్, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, ఎంపీటీసీ నాయుడి స్రవంతీ పోతన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

– ఎడపల్లి, నవంబర్5

## సీఎస్ఐ చర్చిలో 'కొత కాలపు పండుగ'

శక్కర్‌నగర్, నవంబర్ 5: బోధన్ పట్టణం శక్కర్‌నగర్ సీఎస్ఐ చర్చిలో ఆదివారం కోత కాలపు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ విశిష్టతను చర్చి ఫాదర్ రెవరెండ్ మున్కల ప్రభాకర్ వివరించారు. యువతకు ఈ పండుగ విశిష్టతపై నిర్వహించిన క్విజ్‌లో ప్రతిభ చూపిన వారికి చర్చి కమిటీ సభ్యులు దమ్మల్ల జ్యోతిరాజ్ కుటుంబం తరపున బహుమతులు అందజేశారు.



క్విజ్‌లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు